# పిగిలిపిట్టకై పలువరింత

రచయిత:

## పోట్లూరి వెంకటేశ్వరరావు

ఉపవశన శైల మూలకు దిగువ కళకళలాడుతూ చిన్న పల్లె ఒకటి కానవస్తుంది. మధుర మంజుల వసంత పవనం దాని నాలింగనం చేసికొని దాని పర్ణశాలల్ని కుసుమ సౌరభంతో నింపివేస్తుంది. లోయ నుండి పరుగెత్తుకుంటూవచ్చి హిమశీతల ప్రవాహములు దాన్ని బాహు పాశంలో బంధించి ఉంచుకొన్నయ్...అరమణీయ ప్రదేశంలో నిరంతరం ఒక స్నిగ్ధసంగీతం వినవస్తుంది. దాంట్లో పిగిలిపిట్టల కలకలనాదంకంపతరంగాల నుత్పన్నంచేస్తుంది...

కుంకుమవర్ణపు దాడిమ కుసుమముల మనోహరచ్ఛాయ సంధ్యారుణ కిరణముల వలన శోభాయమానమగుతోంది. తార దాని క్రిందనే శిలాఖండంమీద కూర్చొని గులాబిగుంపును చూస్తోంది... దాంట్లో చాలా పిగిలిపిట్టలు కులకుల కూస్తున్నయ్. సమీరునితో దాగుడుమూతలాడుతూ ఆకాశాన్ని తమ కలరవం వల్ల మాధుర్యమయంగా చేసి వేస్తున్నై...

తటాలున తార తన ముసుగు తీసివేసింది...ప్రకృతి ప్రసన్నురాలై నవ్వింది...గులాబి దళంలో తార వదనం శశాంకునిలాగు శోభితమైయుంది. మకరంద భరిత ముఖములతో నీల భ్రమరద్వయము ఆ గులాబి కుసుమముమీది నుండి ఎగిరిపోలేకున్నది...భ్రమరముల రెక్కలు నిష్పందములై ఉన్నయ్ ... ముండ్ల పొదల్ని లక్ష్యంచెయ్యకుండా పిగిలిపిట్టలు వాటిలోదూరడం, ఎగిరి పారిపోవడం ... తారతన్మయురాలై చూస్తోంది...

ఆమె సఖి జలేఖా రాకవలన ఆమెయొక్క ఏకాంత భావన భంగమై పోయింది...

'తారా! నీచేతులమీద కూర్చునే ఆ పిగిలి పిట్ట ఇప్పు డెక్కడా కనిపించడంలేదేం?' అని తన ముసుగు తొలగిస్తూ జలేఖా అడిగింది.

దీర్ఘముగా నిట్టూర్చి తార బదులుచెప్పింది: 'శీతల ఋతువులో...గుంపుతో మైదానంవైపు కెళ్ళింది...వసంతుడు వచ్చాడు... నా పక్షి రాలేదు...'

'ఇవన్నీ హిందూదేశంలో చాలాదూరం వెళ్తాయని విన్నాను నిజమేనా తారా?'

'ఔనుచెలీ...స్వతంత్ర విహారం వాటికి మిక్కిలి ఇష్టం... ఆ జాతి స్వాతంత్ర్యదేవత నుపాసిస్తుంది...'

'అయితే ఉంగరములు తిరిగియున్న నీ నీలిముంగురుల పాశంతో దాని నెందుకు బంధించుకోలేదు నువ్వు?'

'ఆ విహంగమును... నా పాశములు...'

'సరే...మంచిది. వస్తుంది... భయపడకు. నే నింటికి వెళ్తా.'

తార తల ఊపింది...

జలేఖా వెళ్ళిపోయింది...

* * *

పర్వతాకాశంలో సంధ్య తన రంగు రంగుల వసనములు పరుస్తోంది.

విహంగములు కలరవంచేసుకుంటూ పంక్తులు తీర్చి సఘన కుంజముల దిశకు మరలుతున్నయ్ ...వాటి కోమల పక్షములవలన అనిలునిలో పొంగు పుట్టుకొస్తోంది. ...సమీరుడు ఉండుండి ఉరుకులురికి తన తరంగాల గానికి అంధకారాన్ని లాక్కొస్తున్నాడు ... గులాబి కుసుమములు అధికాధిక

సౌరభమును కోల్పోయి పచ్చని మప్పట్లో ముఖము దాచుకోజూస్తున్నయ్...తార ఆశాపూరిత దృష్టి అంధకార తిరస్కృతమై కనురెప్పలలో దాక్కోసాగినది...

జాగ్రదావస్థలో ఉండీ తార ఒక స్వకల్పన చేయ నారంభించినది...

'హిందూదేశపు భాగ్యవంతమగు ఒక నగరులోని సందులో యువకుడొకడు వీపుమీద మూట వేసుకొని తిరుగుతున్నాడు. పరిశ్రమ, నిరాహారముల వలన వదనం వివర్ణమై ఉంది. ఆయాసంవల్ల అతడొక గడపముందు కూలబడ్డాడు. ఏదైనా అమ్ముకొని ఆ దినమునకు జీవనోపాది సంపాదించుకొనవలెననే ఉత్కంఠ అతని దయనీయశబ్దములలో కాన్పిస్తోంది, కాని గృహస్థు డంటున్నాడు...!

'అరువిస్తే ఇవ్వలేకపోతే మూట ఎత్తుకో తెలిసిందా?'

'నాకు... అరువివ్వగల సమర్థత...లేదు...'

'అయితే అవసరంలేదు...'

తార ఈకల్పననుండి ఉలికిపడి లేచింది... యాత్రిక సమూహంతో తన సంపత్తిని కట్టుకొని కైబరు గిరిసంకటమును భావనాబలంవల్ల పాదాక్రాంతము చేయసాగినది...

అతని సమస్త వస్తువులకూ మూల్యమిచ్చి అతనిని భారవిముక్తునిగచేయగల ధనాఢ్యునిగా... ప్రతిభారతీయ గృహస్థుణ్ణీ చేయవలయునని ఆమె సంకల్ప...కాని!

సరళ హృదయతార నిస్సహాయురాలు...తండ్రి ఒక కొండ సర్దారు...క్రూరుడు...తార తన తల వంచుకుంది...ఏదో యోచింపసాగింది...

సంధ్య ప్రభుత్వ మంతరించింది ...కలరవ మాగిపోయింది...తార శ్వాసంలాగే పవనుని గతి అవరుద్ధమైపోయింది...

ఆమె వీపు శిల కానుకొన్నది..

దాసివచ్చి ఆమెను ప్రకృతస్థురాలుగ చేసింది. 'అమ్మగారు పిలుస్తున్నారు. పదండి గోరింకవచ్చింది'

* * *

కాలస్రవంతి సాగిపోయింది... తార ఇప్పుడు ధనికుడగు ఒకసర్దారుకు...సతి...! వాగు ఒడ్డున తార ఉపవనకన్యక దరహాసంచేస్తోంది...వసంతుని పవనం ఒక్కొక్క చెంప పెట్టుకు వందలాదినుమ సుందరుల నేడ్పిస్తోంది ... మధుధార స్రవింపసాగుతోంది ...పిగిలిపిట్టలు వాని నిర్దయలకు ఆక్రందనముసేయ మొదలిడుతున్నయ్... తార అంతా సహిస్తూ...కూర్చొని ఉన్నది. సర్దారుముఖము త్సాహపూర్ణమై ఉంది.

ఏది ఎలాగున్నా... అది ఒక సురుచిర సుప్రభాతం...

దుర్బలతను ప్రదర్శిస్తోన్న గుంటలుపడ్డ కళ్ళతో...పొడుగాటి యువకుడు వీపుమీద మూటవేసుకొని ఎదుటికి వచ్చి కూర్చున్నాడు. తార అతన్ని చూచింది...అతడెవరివంకా చూడడంలేదు...తన సామాను విప్పి చక్క బెడుతున్నాడు...

సర్దారు ప్రేయసికి బహూకరించాలని గాజుగిన్నెలు కాశ్మీరు సామాన్లు ఏరుతున్నాడు.

తార మౌన పయోధిలో మునిగి ఉన్నది...ఆమె హృదయ కాననంలో...కపోతములు (కందరనముచేస్తున్నయ్...

సర్దారు ధర అడిగాడు,

'నేను విక్రయించడంలేదు... కానుకగా సమర్పిస్తున్నాను ... ఈ సామగ్రి నేను కోరి తీసుకున్నాను... వీటిలో మూల్యమే

## తేలు మందు

గుప్పెడు దురదగుండ ఆకు తీసుకొని వచ్చి తేలుకుట్టినచోట వేసి కట్టవలెను. ఆకు నలుప నవసరములేదు. 15 నిమిషములలో దిగిపోవును. కుట్టినచోట బాధ, దురద, మంటలువగైరాలు వుండవు పావుగంటలో దిగనయెడల ఇంకా 10 నిమిషములు వుంచినను ఫరవాలేదు. ఈ మందు నా స్వానుభవముమీద 5 సంవత్సరములనుండి వాడుచున్నాను.

—కనకమేడల వెంకటసుందరం.

కాదు ... హృదయంకూడా ... లగ్నమైఉంది...ఇవి ఖరీదు కమ్మ బడేవి కావు...'

'ఐతే నాకక్కర్లేదు. తీసుకుపో- ఎత్తుకో.'

'తీసుకెళ్తాను...అమిత ఆయాసంతో ఇచటికి రాగలిగాను... కొంచెంసేపాగండి... మొగమూ సేతులూ కడుక్కుంటాను ...' అని యువకుడు తన ప్రఫుల్ల నేత్రాన్ని కనపడనీయకుండా ...లేచి వెళ్లాడు...

వాగువైపుకు వెళ్లాడేమోనని అనుకున్నాడు సర్దారు. ఆలస్యలయింది...కాని...!

అతడు రాలేదు...

గాఢ ప్రహారమునూ ... నిర్మమవ్యధనూ...భరిస్తూ హృదయం చేతుల్తో అదిమిపట్టుకొని తార గులాబి కుంజములవంక చూడసాగింది...కాని...!

ఈమె అశ్రుపూరిత నయనములకేమీ గోచరించడంలేదు ... 'ఏమిటి చూస్తున్నావ్' అని ప్రేమతో వీపుమీద చెయ్యివేసి సర్దారడిగాడు.

'నా పెంపుడు పిగిలి ఒకటి శీతకాలంలో... హిందూదేశంవైపుకెళ్ళింది...అది వచ్చి ఈ ఉదయం అగపడింది...దగ్గరకు రాగానే దాన్ని పట్టుకోబోయాను... కాని ... అది...అటు...పర్వతముల వైపుకు పారిపోయింది...'

తారస్వరంలో కంపముంది.

అయినా ఆశబ్దాలు చాలా స్పష్టంగా వెల్వడినయ్.

సర్దారు నవ్వాడు.

'పుష్పములకు పిగిలిపిట్టల అన్వేషణమా! ఆశ్చర్యం!'

*బిసాతీ తన వస్తువులు వదలి పెట్టి వెళ్ళాడు.

తిరిగి రాలేదు.

తార బరువుమట్టుకుదింపుకుంది. కాని...!

మూల్యమివ్వలేదు...


స్త్రీలకు శిరోజములే అందము



జేమ్సు

కోకోనట్ ఆయిల్

శిరస్సునకు హానిచేయు సెంటు, ఆల్కహాలుతో చేరిన హేరాయిలు వాడుటకంటె నిజముగా శుభ్రపరచిన కొబ్బరునూనె వాడిన మెదడును ప్రశాంతముగానుంచి శిరోజములను పెంచును.

మా జేమ్సు కోకోనట్ ఆయిలు అసలు కొబ్బరినూనెలోని మలినపదార్థములనుతీసి నవీనపద్ధతులతో శుభ్రము చేయబడినది.

ఇందులో - మల్లి - గులాబి, వగైరా సువాసనలు దొరుకును.




జేమ్సు ఫర్ఫ్యూమరీ కంపెనీ, మద్రాసు.